


# మనం
## నల్లగొండ
సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం | 16 | జూన్ | 2023 | పేజీలు : 5

## మంత్రి కేటిఆర్ చేతుల మీదుగా అవార్డు



**సూర్యాపేట టౌన్ జూన్ 15 మనం న్యూస్:**
నేడు మంత్రి కేటిఆర్ చేతులమీదుగా మహాప్రస్థానం, ఇంటిగ్రేటెడ్ నిర్మాణాలకు గాను దశాబ్ధి ఉత్సవాలలో భాగంగా పట్టణప్రగతి సంబురాలలో రాష్ట్ర ప్రభుత్వ స్థాయిలో అవార్డును సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, కమీషనర్ రామాంజులరెడ్డిలు అందుకోనున్నారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, కమీషనర్ రామాంజుల రెడ్డిలు హర్షం వ్యక్తం చేశారు. దీంతో పాటు సూర్యాపేట శానిటేషన్ పబ్లిక్ హెల్త్ లో పని చేస్తున్న ఉద్యోగినికి రాష్ట్ర స్థాయిలో సత్కారం చేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించిందని, క్రమం తప్పకుండా విధులకు హాజరుకావడంతో ఈ పురస్కారానికి ఎంపి చేయడం జరిగిందని, రూ. 5వేల నగదుతోపాటు నూతన వస్త్రాలతో సత్కరించనున్నట్లు మున్సిపల్ అధికారులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

# 50 ఏళ్ల కాంగ్రెస్ పరిపాలనలో అభివృద్ధి శూన్యం

- మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

**గుండాల, జూన్ 15(మనం న్యూస్) :**
50 ఏళ్ల కాంగ్రెస్ పరిపాలనలో తెలంగాణ ప్రాంతం అభివృద్ధిలో శూన్యంగా మారిందని 9 ఏళ్ల కెసిఆర్ పరిపాలనలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతుందని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా పల్లె ప్రగతి లో భాగంగా గురువారం రోజున మండల కేంద్రంలోని వాసవి గార్డెన్ లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ తన 40 సంవత్సరాల రాజకీయ జీవితంలో ఎంతోమంది ముఖ్యమంత్రులను చూసానని ప్రజల కోసం తపించే కేసీఆర్ లాంటి ముఖ్యమంత్రిని చూడలేదని తెలిపారు నాటి ఆంధ్ర పాలకుల చేతిలో తెలంగాణ ప్రజలు ఇతర రాష్ట్రాలకు వలసలు పోయేవారని నేడు కేసీఆర్ పరిపాలనలో తెలంగాణ కె ఇతర రాష్ట్రాల ప్రజలు వలసలు వచ్చి జీవనం కొనసాగిస్తున్నారని అన్నారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పరిపాలనలో బోర్లు పడక బావులలో నీరు లేక రైతులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని నేడు కేసీఆర్ పరిపాలనలో ప్రాజెక్టుల నుండి కాలువల ద్వారా సాగునీరు వచ్చి చెరువులో నింపడంతో బోర్లలో బావులలో నీరు పుష్కలంగా ఏర్పడి పంట సాగుకు రైతులకు ఇబ్బంది లేకుండా ఉన్నదని తెలిపారు రైతులకు 24 గంటల కరెంటు రైతు బంధు కల్పిస్తూ రైతు కళ్ళలో ఆనందాన్ని చూస్తున్నామని అన్నారు త్రాగునీరు కోసం మహిళలు బోర్లు బావుల వద్దకు వెళ్లి తీవ్ర ఇబ్బందులు పడే వారిని నేడు కృష్ణ జలాల ద్వారా శుద్ధమైన త్రాగునీరును ప్రతి ఇంటికి అందిస్తున్న ఘనత కేసిఆర్ అని కొనియాడారు ప్రభుత్వ విప్పు ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డాక అనతి కాలంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ అన్ని విధాల అభివృద్ధి పరుస్తూ ఇతర రాష్ట్రాల ప్రజల మన్ననలను పొందుతున్నారని పట్టణాలను పల్లెలను పచ్చదనంతో అభివృద్ధి పరుస్తున్నారని తెలిపారు మహిళా సంక్షేమం కోసం కెసిఆర్ అనేక పథకాలను ప్రవేశపెట్టారని తెలిపారు అనంతరం సుద్దాల పారుపల్లి పల్లెపాడు గ్రామాల మధ్య



ఉన్న బిక్కేరు వాగుపై 14 కోట్ల 50 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన బ్రిడ్జి చెక్ డ్యామ్ ను ప్రారంభించారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి తెలంగాణ ఆయిల్ ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి జిల్లా పరిషత్ సీఈవో కృష్ణారెడ్డి జిల్లా కోఆప్షన్ నెంబర్ ఎండి ఖలీల్ ఎంపీపీ తాండ్ర అమరావతి శోభన్ జెడ్పిటిసి గోల్కొండ లక్ష్మి రాములు ఎంపిటీసీ కుంచాల సుశీల అంజిరెడ్డి సర్పంచ్ చందం వరలక్ష్మి ప్రకాష్ వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు

## జవానుల సేవలు వర్తమానానికి సూర్తిదాయకం: మంత్రి



**సూర్యాపేట టౌన్ జూన్ 15 మనం న్యూస్:**
ఆర్మీ జవానులు దేశానికి చేస్తున్న సేవలు, దివంగత కల్నన్ సంతోష్‌బాబు త్యాగం చిరస్మరణీయంగా నిలిచిపోతుందని వర్తమానానికి వారి సేవలు స్ఫూర్తిదాయకమని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. గురువారం కల్నాన్ సంతోష్‌బాబు మూడవ వర్ధంతి సందర్భంగా పాతబస్టాండ్ చౌరస్తాలో ఆయన సతిమణి సంతోషి తో కలిసి విగ్రహానికి పూలవమాల వేశారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్, మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉప్పల ఆనంద్, తోట శ్యామ్ గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్, తదితరులు పాల్గోన్నారు.

**మజ్జిగ పంపిణి**
కల్నన్ సంతోష్‌బాబు మూడవ వర్ధంతి సందర్భంగా గురువారం పాతబస్టాండ్ చౌరస్తా నందు ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు చల్లా లక్ష్మి కాంత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మజ్జిగ పంపిణి కార్యక్రమాన్ని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... దేశ రక్షణలో తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా వీరమరణం పొందిన ఆర్మీ జవానులను స్మరించుకోవడం మన అందరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్యయాదవ్, సంతోష్ బాబు తల్లిదండ్రులు బిక్కుమళ్ల వెంకటేశ్వర్లు, మంజుల, సతిమణి సంతోషి, సుమన్ యువసేన సభ్యులు ు పాల్గోన్నారు.

## పల్లె ప్రగతికి రోల్ మోడల్ గా శ్రీనివాస్ నగర్ జిపి..!

### జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి,ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు



**మిర్యాలగూడ జూన్ 15 (మనం న్యూస్):**

రాష్ట్ర ప్రభుత్వం శాంక్షన్ చేసిన నిధులను సద్వినియోగం చేస్తూ నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలం శ్రీనివాస్ నగర్ గ్రామపంచాయితీలో సర్పంచ్ భోగవెల్లి వెంకటరమణ చౌదరీ ప్రత్యేక చొరవతో చేపట్టిన అభివృద్ధి ఇతర జీపీలకు రోల్ మోడల్గా నిలిచిందని జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి,ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు అన్నారు.దశాబ్ధి వేడుకల్లో భాగంగా గురువారం శ్రీనివాస్ నగర్ లో గ్రామ ప్రగతి దినోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడారు.పల్లెల్లో విద్యుత్ సదుపాయం సహా హరితహారం, వైకుంత దామాలు,సీసీ రోడ్లు, డ్రైనేజ్ నిర్మాణాలు,శానిటేషన్ మెయింటెనెన్స్ తో గ్రామాల్లో అభివృద్ధి స్పష్టంగా కనిపిస్తోందన్నారు. ఇటీవల శ్రీనివాస్ నగర్ జీపీ చైల్డ్ ఫ్లెండ్లీ విభాగంలో అవార్డు అందుకుందని గుర్తు చేసింద్రు.అధికారులు పాలకుల సమన్వయంతో పల్లెల రూపురేఖలు మారాయన్నారు.ఎంపీపీ నూకల సరళ హనుమంత రెడ్డి,ఆర్డీవో చెన్నయ్య,ఎంపీడీవో గార్లపాటి జ్యోతి లక్ష్మి,పీఆర్ డీఈ వెంకటేశ్వర్ రావు తదితరులున్నారు.

# ఘనంగా ఐఎస్ఓ ఆవిర్భావ దినోత్సవం

**ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షులు పందుల రవితేజ**

**మునుగోడు,జూన్ 15 (మనం న్యూస్ ):** నిరంతరంవిద్యార్థుల సమస్యల పరిష్కారం కొరకై పనిచేస్తూ నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకుని విజయవంతంగా ముందుకు సాగుతున్నా ఐ ఎస్ ఓ (ఇండిపెండెంట్ స్టూడెంట్ ఆర్గనైజేషన్) నాలుగవ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.గురువారం జిల్లా పరిషత్ హై స్కూల్ నుండి 200 మంది యువకులతో భారీ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి స్థానిక సత్య ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఐఎస్ఓ రాష్ట్ర అధ్యక్షులు రవితేజ మాట్లాడారు. మునుగోడు మండల కేంద్రంలో ఇంటర్ మరియు డిగ్రీ కాలేజీల ఏర్పాటు కొరకై పోరాడుతూ విద్యార్థులకు భరోసా కల్పిస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమాలు చేస్తున్న సమయంలో మునుగోడు ఉప ఎన్నికల సందర్భంగా మంత్రి జగదీశ్ రెడ్డి, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి లు మునుగోడు మండల కేంద్రంలో ప్రభుత్వ ఇంటర్ డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి మమ్మల్ని టిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించడంజరిగింది. అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలు గడుస్తున్న స్థానిక ఎమ్మెల్యే మంత్రి జగదీశ్ రెడ్డి దశాబ్ది ఉత్సవాల మీద ఉన్న సోయి మునుగోడులో ప్రభుత్వ ఇంటర్ డిగ్రీ కాలేజీలు ఏర్పాటు చేయాలన్న ఆలోచన లేకపోవడం శోచనీయ మన్నారు.బంగారు తెలంగాణ




వచ్చిన తర్వాత అది సాధించాం ఇది సాధించామని గొప్పలు చెప్పుకుంటున్న టిఆర్ఎస్ నాయకులు మునుగోడు మండల అభివృద్ధికి సహకరించకపోవడం చాలా బాధాకరంగ ఉందన్నారు. ప్రభుత్వ ఇంటర్,డిగ్రీ కాలేజీలకి మద్దతు తెలపని అధికార పార్టీకి రాబోయే ఎలక్షన్లలో ఎవరు పోటీ చేసిన వారికి తమ ఐఎస్ఓ మద్దతు ఉండబోదని సూటిగా తెలియజేశారు. మండల కేంద్రంల్లో ఇంటర్ డిగ్రీ కాలేజ్, నియోజకవర్గ అభివృద్ధికి ఎవరైతే సహకరిస్తారో వారికే మా పూర్తి మద్దతు ఉంటుందని సభాముఖంగా తెలియజేశారు.కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండపల్లి శ్రీరామ్,ప్రధాన కార్యదర్శి యసరాని సత్యనారాయణ, వర్కింగ్ ప్రెసిడెంట్ తరి నరేందర్, నియోజకవర్గ ఇన్చార్జి పులకరం శివ ముదిరాజ్ , నియోజకవర్గ అధ్యక్షులు రాపోలు నరేష్, మునుగోడు మండల అధ్యక్షుడు చంద్రశేఖర్, స్వామి అనిల్ గౌడ్, నవీన్ కుమార్, హరీష్, ఎండి నవీన్, శివ, సైదులు, శంకర్,తదితరులు పాల్గొన్నారు.

# బిజిఆర్ ఫౌండేషన్ ఆద్వర్యంలో బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం

**నకిరేకల్, జూన్ 15,(మనం న్యూస్):** నకిరేకల్ మండలంలోని చందుపట్ల గ్రామంలోని పేదకుటుంబానికి చెందిన దేగటి నారాయణ ఇటీవలే అనారోగ్యంతో మరణించగా,వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 10,000 రూపాయల ఆర్థిక సహాయం చేసిన బిజిఆర్.అనంతరం అదే గ్రామానికి చెందిన పుట్ట జానకిరాములు ఇటీవల రోడ్డుప్రమాదంలో గాయపడగ వారిని పరామర్శించి 5000 రూపాయల ఆర్థిక సహాయం చేసిన బిజిఆర్.ఈకార్యక్రమంలో బెజవాడ లక్ష్మినారాయణ, మంగినపల్లి వెంకటయ్య, కొమ్ము తిరుమలేష్,పోతుల వెంకన్న,మంగినపల్లి సాయి,కోటగిరి రాధాకృష్ణ,పుట్ట రాజు,కోటగిరి నాగరాజు,పుట్ట సందీప్,చింతామళ్ళ వెంకన్న, ఎర్ర అశోక్,కుర్ర వీరయ్య,కొప్పు( పెద్ద )సందీప్, కొప్పు సతీష్,కొప్పు భరత్,పెద్ది సందీప్,చింతామళ్ళ అశోక్, కొల్లు మహేష్,కొల్లు వివేక్, టంగుటూరి గోపి,దేగటి ప్రవీణ్,కొండ కోటేష్,కొప్పు లక్ష్మినారాయణ,గంగుల సైదులు,బెజవాడ శివ,కొప్పు సందీప్, పుట్ట సంపత్ ,పూస శంకర్, బెజవాడ భార్గవ్, తదితరులు పాల్గొన్నారు.

# పల్లె ప్రగతి దినోత్సవం కార్యక్రమాన్ని ప్రారంభించిన సర్పంచ్ మధు

**మోత్కూర్, జూన్ 15,(మనం న్యూస్):** : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మోత్కూరు మండలం లోని పొడిచేడు గ్రామంలో పల్లె ప్రగతి దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు . ఈ సందర్భంగా సర్పంచ్ పేలపూడి మధు మాట్లాడుతూ తెలంగాణా అవతరణ తరువాత గ్రామంలో ఇప్పటి వరకు జరిగిన పలు అభివృద్ధి మరియు సంక్షేమ పథకాల గురుంచి ప్రజలకు వివరించారు. అనంతరం వార్డు సభ్యులకు,విద్యుత్, ఆరోగ్య సిబ్బంది, గ్రామంలోని గ్రామ పంచాయతీ సిబ్బంది కి, మహిళ సంఘాల వి.బి. కె .లకు, ఆశ వర్కర్ ,అంగన్వాడీ టీచర్లకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి బి.యాదయ్య, ఎంపిడిఓ పి.మనోహర్ రెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు,ఉప సర్పంచ్ కప్పే వెంకన్న, నాయకులు సోలిపురం కృష్ణారెడ్డి,వార్డు సభ్యులు మల్లం లక్ష్మి, చమకుర వనజ, తొంట సుగుణమ్మ,నాయకులు బండ రామ నర్సయ్య, జిట్ట లక్ష్మయ్య, పంచాయతీ కార్యదర్శి చిన్నం కిరణ్,ఫీల్డ్ అసిస్టెంట్



వీరాస్వామి,ఎస్.ఎం.సి.చైర్మన్ జిట్ట కృష్ణ, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కట్ట మైసమ్మ పోచమ్మ పండుగకు విచ్చేసిన జడ్పీ చైర్మన్

**వలిగొండ, జూన్ 15 (మనం న్యూస్) :** మండల పరిధిలోని సుంకిశాల గ్రామంలో ఘనంగా కట్ట మైసమ్మ పోచమ్మ పండుగ నిర్వహించారు. ఈ సందర్భంగా గురువారం జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమములో జిల్లా సీనియర్ నాయకులు చెరుకు శివయ్య గౌడ్, బీబీనగర్ సింగిల్ విండో చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి, గూడూరు సర్పంచ్ గడ్డం బాల్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ఐటిపాముల రవీంద్ర, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎలిమినేటి సత్యనారాయణ, భువనగిరి మాజీ వైస్ ఎంపీపీ మోడెపు శ్రీనివాస్ గౌడ్, డొప్ప వెంకటేష్, బచ్చు వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి జన్మదిన వేడుకలు



**వలిగొండ, జూన్ 15 (మనం న్యూస్) :** వలిగొండ మండల కేంద్రం లోని పార్టీ కార్యాలయం లో కేంద్ర మంత్రి గంగపురం కిషన్ రెడ్డి జన్మదిన వేడుకలు బిజెపి, బిజెవైఎం మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించడం జరిగింది. తెలంగాణ ముద్దు బిడ్డ కరుడు గట్టిన కాషాయ వాది , ఈ కాషాయ జెండా కోసం నమ్మిన సిద్ధాంతం కోసం ధర్మం కోసం నిరంతరం ప్రజా శ్రేయస్సుకు పరితపించే వ్యక్తిత్వం నిస్వార్థ సేవకుడు దార్శనికుడు, సికింద్రాబాద్ గౌరవ పార్లమెంటు సభ్యులు, కేంద్ర సంస్కృతి పర్యాటక ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖల మంత్రి గంగపురం కిషన్ రెడ్డి జన్మదిన వేడుకలను మండల కేంద్రంలోనీ పార్టీ కార్యాలయం లో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సిఎన్ రెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ బందారపు లింగ స్వామి గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు దంతూరి సత్తయ్య గౌడ్, రాచకొండ కృష్ణ, షీలోజు శ్రీరాములు, ఉప సర్పంచ్ మైసోల్ల మత్యగిరి, భచ్చు శ్రీనివాస్, మారోజు అనిల్ కుమార్, పోలు నాగయ్య, బీజేవైఎం మండల అధ్యక్షులు రేగురి అమరేందర్,ఎర్రబోలు జంగయ్య, ఏళ్లంకి మురళి, మాటురి కృష్ణ, పాతకోట నరేష్, భాషవాడ బిక్షం, మారగోని బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుప్రమాద మృతులకు నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే వేదసు వెంకయ్య



**నకిరేకల్, జూన్ 15,(మనం న్యూస్):** నకిరేకల్ మండలం తాటికల్ గ్రామానికి చెందిన భీమనబోయిన విజయ్ మరియు నలమాధ రాజు రోడ్డుప్రమాదంలో మృతిచెందగా వారి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి దహణ సంస్కారాల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేసి కుటుంబ సభ్యులను ఓదార్చిన మాజీ ఎమ్మెల్యే వేదాస్ వెంకయ్య మరియు రాష్ట్ర నాయకుడు వేదాస్ శ్రీధర్.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షుడు గుండా జలంధర్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి మాదా లింగస్వామి,యూత్ కాంగ్రెస్ నాయకులు జ్యోతి బసు, బండారు ఆనంద్, మేడ భోయిన నాగరాజు,గాంగరపు గణేష్,సమ్మెటనాగరాజు,ఏళ్ళముల శంకర్,రవి,శంకర్,మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## పేకాట రాయుళ్ల అరెస్ట్...!

**మిర్యాలగూడ జూన్15 (మనం న్యూస్):**
పేకాట స్థావరంపై (అందర్ బహార్) గురువారం దాడి చేసి పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను అరెస్ట్ చేయగా ఒకరూ పరారయ్యారని మిర్యాలగూడ టూ టౌన్ ఎస్ఐ కృష్ణయ్య తెలిపారు. టూ టౌన్ పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.పట్టణంలోని ప్రకాష్ నగర్ కాల్వ పక్కన ఖాళీ స్థలంలో కంప చెట్ల సమీపంలో కొందరూ అందర్ బహర్ ను ఆడుతున్నట్లు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు దాడి చేసినట్లు చెప్పారు.ఇందులో మంద శ్రీను పరార్ కాగా ఇదే ప్రాంతానికి చెందిన చక్రి, ఎర్రబోతు వెంకట్ రెడ్డి, బర్మావత్ రమణ,గుండ్రతి ప్రవీణ్ గౌడ్,ఎల్క చర్ల నాగేందర్,అవుకు బ్రహ్మం అరెస్ట్ చేసి వారి నుంచి రూ. 18,650 నగదు,ఐదు సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

## శేపూరి రవీందర్ ఆధ్వర్యంలో ఘనంగా పల్లపు బుద్ధుడు జన్మదిన వేడుకలు



**చిట్యాల, జూన్ 15(మనం న్యూస్):** నియోజకవర్గం చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో గురువారం భారతీయ జనతా పార్టీ నల్గొండ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లపు బుద్ధుడు జన్మదిన వేడుకలు చాలా ఘనంగా నిర్వహించారు. చిట్యాల మున్సిపాలిటీలోని శ్రీశ్రీశ్రీ కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో పల్లపు బుద్ధుడు జన్మదిన సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి దేవాలయ అర్చకులు పూలదండతో శాలువాతో సన్మానించి కనకదుర్గ అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని దీవించారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు శేపూరి రవీందర్ ఆధ్వర్యంలో పల్లపు బుద్ధుడు జన్మదిన వేడుకలు అట్టహాసంగా నిర్వహించి శాలువాతో పూలమాలతో సన్మానించి కేక్ కటింగ్ చేసినారు. చిట్యాల కనకదుర్గ అమ్మవారి గుడి వద్ద బిజెపి చిట్యాల మున్సిపాలిటీ అధ్యక్షులు కూరెళ్ల శ్రీను, ప్రధాన కార్యదర్శి గంజి గోవర్ధన్ మరియు చిట్యాల మండల రూరల్ అధ్యక్షులు పొట్లపల్లి నరసింహ గౌడ్ ఆధ్వర్యంలో పల్లపు బుద్ధుడు ని శాలువాతో సన్మానించి స్వీట్ తినిపించారు. బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లపు బుద్ధుడు తన పుట్టినరోజు సందర్భంగా చిట్యాల ప్రభుత్వాసుపత్రిలో డాక్టర్ నరేష్ ఆధ్వర్యంలో పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాస శ్రీనివాస్, పీకే వెంకన్న, పాకాల దినేష్ ఇమ్మడి విజయ్, రావుల వెంకన్న, లింగస్వామి, ఆగు సైదులు, నరేష్, సందీప్, ఆరిఫ్, ఎల్లయ్య, రమేష్, నాగరాజు, శివ, నరసింహ తదితరులు పాల్గొన్నారు

## ఆధ్యాత్మిక చింతన కల్గి ఉండాలి: టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బాలునాయక్



**చింతపల్లి జూన్ 15(మనం న్యూస్):** సమాజంలోని ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కల్గి ఉండాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నేనావత్ బాలునాయక్ అన్నారు. కొండమల్లేపల్లి మండలం పెండ్లిపాకుల గ్రామంలో గురువారం నిర్వహించిన బొడ్రాయి (నాభిశిల) ప్రతిష్ఠాపనోత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు పీఏసీఎస్ ఛైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి, జాలే నరపింహరెడ్డి, ఎంపీపీ రేఖ శ్రీధర్ రెడ్డి, మాజీ పీసీసీ సిరాజ్‌ఖాన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాధవరెడ్డి, ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, అంజి,ఖదీర్, నేనావత్ కుమార్ నాయక్, శేఖర్, మహేందర్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మోడీ దిష్టిబొమ్మ దగ్ధం



**వలిగొండ, జూన్ 15 (మనం న్యూస్) :** భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి ఇంట్లో కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ఐటీ దాడులు నిర్వహిస్తున్న నేపథ్యంలో మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ఇంట్లో ఐటి దాడులు నిర్వహించడం సిగ్గుచేటని, భువనగిరి నియోజకవర్గంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ నియోజకవర్గం ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఎమ్మెల్యే పై అసత్యపు ఆరోపణలతో దాడులు చేయడం సరైనది కాదని వారు అన్నారు. కేంద్ర ప్రభుత్వం బిజెపి పార్టీ ఇలాంటి ఐటీ దాడులు చేస్తే బిఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. ఎమ్మెల్యే ఇంట్లో నిర్వహిస్తున్న ఐటీ దాడులను వెంటనే కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఐటిపాముల రవీంద్ర ఎంపీటీసీ పల్సం రమేష్, పట్టణ అధ్యక్షులు ఎమ్మె లింగస్వామి, బిసి సెల్ మండల అధ్యక్షులు ఐటిపాముల ప్రభాకర్, నాయకులు గంగదారి రాములు, కొండూరు వెంకటేశం, సోమన బోయిన సతీష్, పబ్బు వెంకటరమణ, ఈతాప నరసింహ, పబ్బు స్వామి, కళ్లెం మారయ్య, పోలేపాక బిక్షపతి, పోలేపాక సత్యనారాయణ, ఎల్లంకి నాగరాజు, బల్గూరి నరేష్ రెడ్డి, బూడిద భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గ్రామపంచాయతీ సిబ్బందికి సన్మానం

**భువనగిరి, జూన్ 15 (మనం న్యూస్) :** తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా తాజ్పూర్ గ్రామంలో సర్పంచ్ బొమ్మరపు సురేష్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ వద్ద జండా ఆవిష్కరణ, గ్రామసిబ్బంది కి ఘనంగా సన్మాన కార్యక్రమం మరియు మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అధికసంఖ్యలో పాల్గొని పల్లె పకృతి వనాన్ని మరియు డంపింగ్ యాడ్ దర్శించి గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో సెక్రటరీ వెంకటేష్, ఎంపీ ఓ అనురాధ, ఉపసర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్, వార్డుమెంబెర్స్ మరియి గ్రామప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.



## గౌడుకొండ్లలో ఘనంగా శతాబ్ధి ఉత్సవాలు

...జాతీయ జెండా ఎగర వేసి పంచాయతీ సిబ్బందికి సన్మానం చేసిన సర్పంచి శ్రీదేవి శ్రీనివాస్



**చింతపల్లి జూన్ 15(మనం న్యూస్):** చింతపల్లి మండలం గౌడుకొండ్ల గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచికొండూరి శ్రీదేవి శ్రీనివాస్ తెలంగాణ శతాబ్ధి ఉత్సవాల్లో భాగంగా గురువాం జాతీయ జెండా ఎగర వేశారు. ఈ మేరకు పారిశుధ్య కార్మికులకు సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా: సర్పంచి రాటకొండ రుద్రమాదేవీ నరేంద్ర ప్రసాద్

....కుర్మేడ్ గ్రామంలో అంబురాన్నింటిన తెలంగాణ శతాబ్ధి ఉత్సవాలు



**చింతపల్లి జూన్ 15(మనం న్యూస్):** కుర్మేడ్‌ను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుటకు కృషి చేస్తానని సర్పంచి రాటకొండ రుద్రమాదేవీ నరేంద్రప్రసాద్ అన్నారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వం తెలంగాణ శతాబ్ధి ఉత్సవాలను నిర్వహించాలని ఆదేశించారు. కేసీఆర్ ఆదేశాల మేరకు చింతపల్లి మండలం కుర్మేడ్ గ్రామంలో గురువారం సర్పంచి రుద్రవమాదేవీ నరేంద్రప్రసాద్ జాతీయ జెండా ఎగర వేశారు. అనంతరం గ్రామపంచాయతీ సిబ్బందికీ శాల్వతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు కుంభం శ్వేత శ్రీశైలం గౌడ్, ప్రత్యేకాధికారి జీవన్‌సింగ్, కార్యదర్శి వంశీ, మాజీ సర్పంచులు, అంగన్వాడీ టీచర్లు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## ఇళ్లను కూలిపోయిన బాధితులకు కుంభం ఆర్థిక సాయం



**వలిగొండ, జూన్ 15 (మనం న్యూస్) :** మండల పరిధిలోని రెడ్లరేపాక గ్రామంలో ఇటీవల ఈదురు గాలులతో ఇళ్ల పైకప్పులు పూర్తిగా లేచిపోయిన ఇళ్లకు పాక్షికంగా దెబ్బతిన్న 23 ఇళ్ల కుటుంబాలకు యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సౌజన్యంతో 2 లక్షల ఆర్థిక సహాయాన్ని ఆయన ఆదేశం మేరకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు దేశబోయిన బాలస్వామియాదవ్ బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ ఎంపీటీసీ గాడిపెల్లి యాదయ్య, ఉప సర్పంచ్ కందుల నరేష్, జంగం శంకర్, బద్దం నరసింహ, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనిధి రుణం తీసుకుని తిరిగి చెల్లించడంలేదు

**తుంగతుర్తి జూన్ 15 మనం న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం మహిళల ప్రయోజనాల దృష్ట్యా సంఘ బంధాలను ఏర్పాటు చేసి, అందుకు తగినట్లుగా ప్రత్యేక నిధులను మంజురు చేస్తు అభివృద్ధి చెందుతున్న తరుణంలో మండల పరిధిలోని వెంపటి గ్రామంలో సూమారు 72 సంఘాలు, సంఘబంధంలో పని చేస్తున్నాయి. 2015-16 సంవత్సరానికిగాను ఒక్కో సంఘబంధానికి రూ. 1, 20,000 లను రుణాలు విడుదల అయ్యాయి. అయితే ప్రతి సంఘంలో ఉన్న బ్యాంకు ద్వారా సంఘబంధం రుణాలను తీసుకున్నారు. ఇందులో కొన్ని సంఘాల మహిళా సభ్యులు తీసుకున్న రుణం తిరిగి చెల్లించక పోవడంతో మిగిలిన సంఘాల సభ్యులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామానికి సిసి ఇద్దయ్య పర్యవేక్షణలో నడుస్తున్న ఈ సంఘాలకు వివికేగా దుబ్బాక విజయలక్ష్మి చలామణి అవుతువస్తుంది. 2021-22 లో మార్కెట్ ధాన్యం కొనుగోలు మొత్తం కమీషన్ రూ. 4 లక్షల సిసి శ్రీనిధిలో వేయించి తిరిగి వాటిని రుణాలుగా మంజురు చేయించారు. సూమారు 11 సంఘాలు గత కొంత కాలంగా తీసుకున్న రుణాలను బ్యాంకుకు చెల్లించక పోవడంతో రూ. 4లక్షలు సంఘ సభ్యులపై ఉన్నాయి. కొన్ని సంఘాలు డబ్బులను శ్రీనిధిలో వేయకుండా సిసి ఇద్దయ్య మార్ఫింగ్ చేయడంతో సూమారు రూ. 1.50వేలు అతని వ్యక్తిగతంగా వాడుకున్నాడంటు స్థానిక వివికే ఆరోపిస్తున్నారు. ఈ నెల 20న వివికే రూ. 4లక్షలు చెల్లించాలని సిసికి హుకూం జారి చేయడంతో అసలు అవినీతి బట్టబయలు అయ్యింది. జరిగిన ఘటనపై గతంలో పలుమార్లు డిఆర్డిఏ పిడి కిరణ్‌కూమార్ దృష్టికి కూడా తీసుకెళ్లినట్లు ఆమె పేర్కోన్నారు. అంతే కాకుండా జరిగిన సంఘటన పై పూర్తిస్థాయిలో విచారణ జరిపి సంబంధిత అధికారులు తీసుకున్న



రుణాలను రీకవరి చేసి తనకు న్యాయం చేయాలని వెంపటి గ్రామ వివికే దుబ్బాక విజయ లక్ష్మీ కోరుతున్నారు.

# ఆదర్శప్రాయులు కోవూరి రామ సైదయ్య, మంగమ్మ దంపతులు

**కోదాడ,జూన్ 14 (మనం న్యూస్):** మంచితనానికి మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా ఉండే కోవూరి రామ సైదయ్య, మంగమ్మ దంపతులు ఆదర్శప్రాయులని టిపిసిసి ఉపాధ్యక్షురాలు ,కోదాడ మాజీ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అన్నారు.గురువారం కోదాడ పట్టణంలోని 19వ వార్డులో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోవూరి వెంకట్ రావు నివాసంలో రామ నరసయ్య మూడవ వర్ధంతి సందర్భంగా కోదాడ మాజీ సర్పంచ్, డిసిసి ఉపాధ్యక్షులు పారా సీతయ్యతో కలిసి వారి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామ సైదయ్య, మంగమ్మ దంపతుల పేరుతో సేవా కార్యక్రమాలు చేపట్టి వారి పేరును పదికాలాలపాటు ప్రజల్లో ఉండేలా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు కోవూరి వెంకట్రావు ,లక్ష్మణ్ రావు, సురేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు యలగందుల నరసయ్య, తోట శ్రీను, యడవల్లి బాల్ రెడ్డి, వాల్యా నాయక్ సన్నీరు మురళి, సన్నీరు వెంకయ్య,చాప గోవిందరావు, పొనుగోటి సైదులు,ఆవుల గోపి,



చింతలపాటి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ పటిష్టతకు కృషి

## పార్టీ ఓబీసీ సెల్ నూతన పట్టణ అధ్యక్షుడు రవి..!

మిర్యాలగూడ టౌన్, జూన్ 15 (మనం న్యూస్): మిర్యాలగూడ ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు తన వంతు కృషి చేస్తానని పార్టీ పట్టణ ఓబీసీ సెల్ నూతన అధ్యక్షుడు జానపాటి రవి తెలిపారు. గురువారం స్థానిక పార్టీ ఆఫీస్ లో టీసీసీసీ సభ్యులు చిరుమర్రి కృష్ణయ్య చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.గడిచిన రెండున్నర దశాబ్ధాలుగా పార్టీలో పనిచేస్తున్న తన సేవలను గుర్తిస్తూ ఓబీసీ సెల్ అధ్యక్షునిగా బాద్యతలను అప్పగించిన మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి, రాష్ట్ర ఓబీసీ సెల్ అధ్యక్షులు నూతి శ్రీకాంత్ గౌడ్,డీసీసీ అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు రమేష్కు,కోఆర్డీనేటర్ మెరుగు శ్రీనివాస్, దేశబోయిన రవికి కృతజ్ఞతలు చెప్పారు. బీసీలందరికి ఒకేతాటిపై తీసుకొచ్చి వారి ఆర్ధిక, సామాజిక అభ్యున్నతికి పోరాటం చేస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నేతలు పగిడిమర్రి రామలింగయ్య,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్,తమ్మడబోయిన అర్జున్,పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ సలీమ్,మాజీ మండల పార్టీ అధ్యక్షులు బసవయ్య గౌడ్, మాజీ



ఎంపీటీసీ తలకొప్పుల సైదులు తదితరులున్నారు.

# పిఈటి మహమ్మద్ యూసఫ్ కు ఘన నివాళులు

**భూదాన్ పోచంపల్లి,జూన్15(మనం న్యూస్):** భూదాన్ పోచంపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర పాఠశాలలో 1982 నుంచి 1995 వరకు పిఈటిగా పనిచేసిన మహమ్మద్ యూసుఫ్ అనారోగ్యంతో గత రెండు రోజుల క్రితం మరణించడం జరిగింది, ఆయన మరణము కబడి క్రీడాకారులకు తీరని లోటు అని ప్రతి ఒక్క యువజన సంఘాలకు మరియు నేతాజీ యువజన సభ్యులకు కబడ్డీ క్రీడాకారులుగా తయారు చేసి గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ప్రత్యేక గుర్తింపు తెచ్చినవంటి ఘనత ఆయన సాధించారని తన శిష్య బృందం కొనియాడడం జరిగింది, ఈ కార్యక్రమంలో యువజన సంఘం అధ్యక్షులు వంగూరి కృష్ణ, పోతగల దానయ్య, బొడిగ లింగం గౌడ్, శెట్టి శ్రీనివాస్, డబ్బుకార్ నాగేష్, శెట్టి నాగరాజు, కీర్తి సంజీవ, గునిగంటి వెంకటేష్ గౌడ్, ముప్పిడి శ్రీనివాస్, సబ్బుగాని శంకర్ యాదవ్, తండ రమేష్ గౌడ్, అంకం మురళి, వంగూరి రాజు పాల్గొన్నారు.



# ఘనంగా మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడి జన్మదిన వేడుకలు



**సూర్యాపేట టౌన్ జూన్ 15 మనం న్యూస్:** మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు మేక వెంకన్న జన్మదిన వేడుకలు పట్టణంలోని సుధా బ్యాంక్ నందు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా సభ్యుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. అనంతరం శాలువా, పుష్పగుచ్ఛలాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు బొల్లెద్దు వినయ్, పిట్టల బాగ్యమ్మ, రాంబాయమ్మ, బిసి సంఘం నాయకులు మట్ట రాజు యాదవ్, మైనార్టీనాయకులు షకీల్, ఎంఆర్‌పిఎస్ నాయకులు మేదరి ప్రసాద్, రాంబాబు, ఉపేందర్, వెంకటేశ్వర్లు, రమేష్‌గౌడ్, అంజి తదితరులు పాల్గోన్నారు.

# పోస్ట్ ఆఫీస్ అంటే కృష్ణా రెడ్డి - కృష్ణా రెడ్డి అంటే పోస్ట్ ఆఫీస్...

-అసిస్టెంట్ సూపరిండెంట్ భూమయ్య



**ఆత్మకూరు(ఎం), జూన్ 15 (మనం న్యూస్) :** ఆత్మకూరు పట్టణ పోస్ట్ మ్యాన్ కృష్ణా రెడ్డి పదవీ విరమణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన భువనగిరి అసిస్టెంట్ సూపరిండెంట్ భూమయ్య మాట్లాడుతూ కృష్ణా రెడ్డి ఆత్మకూరు లో పోస్ట్ ఆఫీస్ ప్రారంభం అయిన నాటి నుండి సుమారుగా 42 ఏళ్లు తన జీవితాన్ని 180 రు.లతో ప్రారంభించి గ్రామ మండల ప్రజలకు ముఖ్యంగా పెన్షన్ లబ్ది దారులకు మరియు సహొద్యోగులకు ఎనలేని సహకారం అందించి ఎందరో అభిమానాన్ని చూరగొన్న వ్యక్తి కృష్ణా రెడ్డి అని, పోస్ట్ ఆఫీస్ అంటే కృష్ణా రెడ్డి- కృష్ణా రెడ్డి అంటే పోస్ట్ ఆఫీస్ అని అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ జన్నాయికోడే నగేష్, ఎస్పీఎం అమర్నాథ్, తపాల ఉద్యోగులు కె నర్సింహులు, వీరనారాయణ, యాదయ్య, పోలిశెట్టి నర్సయ్య, మేడి అంజయ్య, సురేష్, పొన్నగాని జహంగీర్ గౌడ్, పంజాల శ్రీను, మతీన్, ఫారూఖ్, మేడి యాకూ, శివ, జశ్వంత్, కల్పన, హారిక, తదితరులు పాల్గొన్నారు.

# టీఎన్జీవోస్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం



**నాగార్జునసాగర్, జూన్ 15 (మనం న్యూస్) :** నాగార్జునసాగర్ లో ఉత్తమ అవార్డులు పొందిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మల్లికార్జున రావు డిప్యూటీ ఇంజనీర్ పరమేష్ మరియు అసిస్టెంట్ ఇంజనీర్ కృష్ణయ్య టీఎన్జీవోస్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సర్కిల్ ఆఫీస్ సిబ్బంది మరియు డివిజన్ సిబ్బంది పాల్గొని దిగ్విజయం చేశారు

# విధుల నిర్వహణలో నిబద్ధతతో పనిచేయాలి: ఈవిఎం నోడల్ అధికారి



**సూర్యాపేట జూన్ 15 మనం ప్రతినిధి:** ఎఫ్ఎల్‌సి కి నియమించిన ఈసిఐఎల్ ఇంజనీర్లు, సిబ్బంది విధులలో నిబద్ధతతో పనిచేయాలని రాష్ట్ర జాయింట్ ఎలాక్ట్రోరల్ ఆఫీసర్, ఈవిఎం నోడల్ అధికారి రాఘవేంద్ర అన్నారు. గురువారం కలె క్టరేట్ లో ఓటింగ్ యంత్రాల ఎఫ్ఎల్‌సి నిర్వాహణ కేంద్రం, స్ట్రాంగ్ రూమ్‌లను అధనపు కలెక్టర్ హేమంత్ కేశవ్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... ఎన్నిక సిబ్బంది ఎక్కడకూడా ఇబ్బందులు తెలత్తకుండా ఎఫ్ఎల్‌సి నిర్వహించే ఇంజనీర్లు పని చేయాలని, ఓటింగ్ యంత్రాలపై పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని, ఈనెల 12 నుండి 25 వరకు రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల లోబడి 14 రోజులలో నర్దేశించి సమయానికి ఎఫ్ఎల్‌సి చేపట్టి స్ట్రాంగ్ రూమ్ ఓటింగ్ యంత్రాలను పంపాలని ఆదేశించారు. ఈసిఐఎల్ నూండి బ్యాలెట్ యూనిట్లు 2019, కంట్రోల్ యూనిట్లు 1649, వివిప్యాడ్స్, 1783 జిల్లాకు వచ్చాయని అలాగే ఈ నెల 12 నుండి 25 వరకు బ్యాలెట్ యూనిట్లు 508, కంట్రోల్‌యూనిట్లు 400, వివిఫ్యాడ్స్ 400, ఎఫ్ఎల్‌సి చేశామని, పరిశీలనలో భాగంగా బ్యాలెట్ యూనిట్లు 10, కంట్రోల్ యూనిట్లు 3, వివిఫ్యాట్స్ 1లను డిఫాల్ట్‌గా గుర్తించాలని అధనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ తెలిపారు. అనంతరం ఎఫ్ఎల్‌సి నిర్వహాణ సందర్భంగా ఏర్పాటు చేసిన ఎల్ఈడి టివిలో నిఘా ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ రాజేంద్ర కుమార్, కిషోర్‌కుమార్, డిఎస్పీ నాగభూషణం, తహసిల్దార్ వెంకన్న, ఎన్నికల పర్యవేక్షకులు పద్మారావు, ఎఓ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# పట్టణప్రగతి సంబరాలు విజయవంతం చేయాలి

## – మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చనరవి

**హుజూర్‌నగర్,జూన్15,మనంన్యూస్:** తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నేడు మున్సిపల్ శాఖ ఆద్వర్యంలో నిర్వహించనున్న పట్టణ ప్రగతి సంబరాలను విజయవంతం చేయాలని మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చనరవి అన్నారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ..... తెలంగాణ రాష్ట్ర ఆవిర్భవించి 9సంవత్సరాలు పూర్తిచేసుకుని 10వ సంవత్సరంలోకి అడుగు పెట్టిన సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా హుజూర్‌నగర్ పట్టణంలో నిర్వహించనున్న పట్టణప్రగతి సంబరాల్లో మున్సిపల్ కౌన్సిలర్, అధికారులు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ముందుగా మున్సిపల్ కార్యాలయం నుండి పాతబస్టాండ్ దగ్గర ఉన్న అమరవీరుల స్తుపం వద్ద నివాళులు, ర్యాలీ, మున్సిపల్ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ తదనంతరం స్థానిక స్వర్ణవేధిక ఫంక్షన్‌హాల్‌లో హుజూర్‌నగర్ పట్టణంలో చేపట్టిన అభివృద్ధిప్రగతి కార్యక్రమాల వివరణ జరుగుతుందన్నారు. ఇట్టి కార్యక్రమంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొంటారన్నారు. బీఆర్ఎస్ ముఖ్యనాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ అనుబంధ ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ, కార్మిక, మహిళ, విద్యార్థి, నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, మేనేజర్ యాకూబ్‌పాషా, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా పల్లెప్రగతి దినోత్సవ వేడుకలు

**గరిడేపల్లి,జూన్15,మనంన్యూస్:**

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గరిడేపల్లి మండల కేంద్రంతో పాటు పలు గ్రామపంచాయితీల్లో గురువారం పల్లెప్రగతి దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గరిడేపల్లి గ్రామ సర్పంచ్ త్రిపురం సీతారాంరెడ్డి అధ్యక్షతన గ్రామంలో డప్పుల మేళాలతో ర్యాలీగా పల్లెప్రకృతివనం, డంపింగ్‌యార్డు, నర్సరీ, మహప్రస్థానం సందర్శించి తెలంగాణ తల్లి, మహత్మగాంధీ,అంబేద్కర్ విగ్రహాలకు నివాళులర్పించి జెండా ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం గ్రామపంచాయితీల అభివృద్ధికి చేస్తున్న ప్రగతి పనుల, అభివృద్ధి నిధులు, తదితర అంశాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కడియం స్వప్న, ఉపసర్పంచ్ సైదాబీ, కార్యదర్శి రేణుక, వార్డుసభ్యులు నారాయణ, రామిరెడ్డి, జానమ్మ, జెడ్పీ హెచ్ఎస్ ప్రధానోపా .ద్యా య యు లు సత్యనారాయణరెడ్డి, ఫిల్డ్ అసిస్టెంట్ సరిత, ఏఎన్ఎం కవిత, ఆశవర్కర్లు, గ్రామస్తులు, గ్రామపంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.




# సీపీఎం పార్టీ సీనియర్ నాయకులు పఠాన్ జాన్‌మియా మృతి

**గరిడేపల్లి,జూన్15,మనంన్యూస్:** మండల పరిధిలోని కట్టవారిగూడెం గ్రామానికి చెందిన సీపీఎం పార్టీ సీనియర్ నాయకులు పఠాన్ జాన్‌మియా(90) గురువారం ఎండతీవ్రత తాలలేక మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో పఠాన్ పెద్దజాన్ మియా మృతదేహం పార్టీ కండువకప్పి నివాళులర్పించారు. సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు జూలకంటి రంగారెడ్డి నివాళులర్పించిన అనంతరం మాట్లాడుతూ.... సీపీఎం పార్టీకి పఠాన్ జాన్‌మియా గరిడేపల్లి మండలానికి పెద్దసైనికుడిలా ఉండేవాడు అని, పార్టీ బలోపేతానికి,ప్రజాసమస్యల పరిష్కారానికి ఆయన చేసిన పోరాటం మరువలేనిదన్నారు. ఆయన మృతి పార్టీకి తీరని లోటు అన్నారు. పఠాన్ కుటుంబానికి ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి, జిల్లాకమిటీ సభ్యులు నాగారపు పాండు, నాయకులు ఎస్‌కే. యాకూబ్, పోషనబోయిన హుస్సేన్, సర్పంచ్ మీసాల అపర్ణ, గూడెపు లక్ష్మయ్య, మట్టయ్య, టైలర్ వెంకన్న, యోన, జక్కుల వెంకటేశ్వర్లు, రఫీ, సాయి తదితరులు పాల్గొన్నారు.



## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన డిఎంహెచ్ఓ



**తిరుమలగిరి జూన్ 15 మనం న్యూస్:** మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం డిఎంహెచ్ఓ కోటా చలం ఆకస్మికంగాతనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని, అదేవిధంగా ఆసుపత్రులలో సహజ కాన్పుల సంఖ్యను పెంచాలని, సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఆరోగ్య సిబ్బంది సమయపాలన పాటించి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య అధికారి మాలోతు బిచ్చు నాయక్, డా. పద్మావతి, శిరిషా, సుభద్ర తదితరులు పాల్గొన్నారు.

## ధర్మ సమాజ్ పార్టీ కార్యవర్గం ఎన్నిక




**త్రిపురారం, జూన్ 15(వ ు న ం న్యూస్) :** ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తల్లారి రాం బాబు కార్య వర్గం ఎన్నిక ధర్మసమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా,, విశారదన్ మహరాజ్ నల్గొండ జిల్లా కమిటీ కార్యవర్గాన్ని ఆ పార్టీ కార్యకర్తల సమావేశంలో నియమించినట్లుగా ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు రాంబాబు మహారాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. డి ఎస్ పి ప్రధాన కార్యదర్శులుగా లు, శ్రీను, వెంకన్న, ఎల్లయ్య మహారాజ్, జిల్లా ఉపాధ్యక్షులు, జగన్, శంకర్, గిరి ,కార్యదర్శులు, రవి, వినోద్, మధు , కార్యవర్గ సభ్యులు, దినేష్ లను నియమించినట్లుగా తెలిపారు. ధర్మసవాజ్ పార్టీ అధ్యక్షునిగా నియమించినందుకు ధర్మసమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గౌరవ శ్రీ డాక్టర్ విశారదన్ మహారాజ్ కృతజ్ఞతలు తెలియజేస్తూన్నను అని తెలుపడం జరిగింది.ధర్మ సమాజ్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్తానని సిద్ధాంతాలకు కట్టుబడి ఉండి పార్టీ బలోపేతం కోసం పని చేస్తానని రాబోయే ఎన్నికల్లో పార్టీని గెలుపు దిశగా తీసుకెళ్తానని తెలియజేశారు. ఈ సందర్భంగా ఎన్నికైన జిల్లా కార్యవర్గ సభ్యులకు పార్టీ నాయకులు అభినందనలు తెలిపారు.

## పోచంపల్లి కో–ఆపరేటివ్ అర్బన్ బ్యాంకుకు అవార్డుల పంట



**భూదాన్ పోచంపల్లి, జూన్ 15 (మనం న్యూస్):** ఈనెల 14న బి టు బి ఇన్ఫో వీ ు డి య ా ఆధ్వర్యంలో ఏడవ అఖిల భారతకు ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు సమ్మేళనం దేశార్థిక వ్యవస్థ రాజధాని ముంబైలో నిర్వహించడం జరిగింది, ఇట్టి సమ్మేళనంలో 2023 సంవత్సరానికి ఉత్తమ ప్రతిభ కనబరిచిన కో–ఆపరేటివ్ బ్యాంకులకు అవార్డులు ప్రధానం చేయడం జరిగింది ఈ అవార్డు ప్రధాన స్థానంలో భూదాన్ పోచంపల్లికి చెందిన పోచంపల్లి కో–ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ రెండు అవార్డులను గెలుచుకోవడం జరిగింది, ఉత్తమ సీఈవోగా సీత శ్రీనివాస్ కు మరియు ఉత్తమ ఎన్పీఏ మేనేజ్మెంట్ కు గాను రెండు అవార్డులను బ్యాంకు చైర్మన్ కర్నాటి వెంకట బాలసుబ్రమణ్యం, సీఈఓ సీత శ్రీనివాస్ అందుకోవడం జరిగింది, ఈ కార్యక్రమంలో బ్యాంకు వైస్ చైర్మన్ సూరపల్లి రమేష్, డైరెక్టర్లు సీత దామోదర్, బోగ విజయకుమార్, చిక్క కృష్ణ, పున్న లక్ష్మీనారాయణ ,కొండమడుగు ఎల్ల స్వామి, కడవేరు కవిత, పిల్లలమర్రి అర్చన, రాపోలు వేణు, బిట్టు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.